17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,14 జనవరి 2024


# 9వ డివిజన్‌లో 'జనంలోకి జనసేన'



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ సిటీలో జనసేన పార్టీ పి.ఏ.సి. సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు 9 డివిజన్ అధ్యక్షులు టి.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం గుడారిగుంట ప్రాంతంలో జనంలోకి జనసేన మరియు పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు ప్రజలకు మొదటిగా తమ నాయకులు పవన్ కళ్యాణ్ తరపున సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేస్తూ స్వీట్స్ అందచేసారు. సానుభూతి, అమాయకత్వం వీటి ప్రభావానికి లోను అయ్యి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే ఎలాంటి ఫలితాలు అనుభవిస్తామో రాష్ట్ర ప్రజలకు అర్ధమైందనీ, జీవితంలో మళ్ళీ ఇలాంటి తప్పు మరల చేయమని ఒట్టు వేసుకున్నారని చెపుతున్నారన్నారు. ఇది ప్రజలలో వచ్చిన చైతన్యానికి ప్రతీక అనీ, వారి సహనానికి హద్దులు దాటి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవర్తించాడన్నారు. రాబిన్ హుడ్ అనుకుని ఎన్నుకున్న ప్రజలు ఈ నాలుగు సంవత్సరాల పదినెలలు డస్ట్ బిన్ జిడ్డుని భరించారన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి తమ మద్దతునిచ్చి ప్రజా పాలనను తీసుకురాడానికి తోడ్పడవలసినదిగా కోరుతూ ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, దంద్రు లోవరాజు, మహేష్, జాన్, బాబు, కటారి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి కావాలా..?

ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్ల కోసం వచ్చే వ్యక్తి కావాలా..?
– జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామంలో చింతల వెంకటరమణ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి యువ నేతలు నకిరెడ్డి కాటయ్య, నక్కన శివయ్య, రాజమండ్రపు స్వామి, చల్లా దుర్గ, ఉంగరాల నాగరాజు, చల్లా శ్రీను, నక్కన నాగరాజు, చల్లపురెడ్డి రమేష్,కందికట్ల రాజేష్, నిడమర్తి దుర్గ, సైనం శ్రీను, నొక్కు రాజకుమార్, గొల్లేపల్లి కృష్ణ, గూడుపు దుర్గాప్రసాద్. తదితర 50 కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో చేరారు. వీరికి నెహ్రూ కండువాలతో పార్టీలోకి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు టిడిపి మీద, నామీద,నమ్మకంతోటిడిపిలోచేరుతున్నవారందరికీ స్వాగతం పలుకుతున్నానని అన్నారు. అధికార పార్టీ పై ఎన్నికల్లో పోటీ చేస్తున్న నరసింహం గత సంవత్సర కాలంగా ఆత్మీయ సమావేశాలతో నియోజకవర్గం అంతా తిరుగుతున్నాడని పుష్కర ఎత్తిపోతల పథకం తాళ్లూరు లిఫ్ట్‌కు నిధులు సమకూర్చి మరమ్మతులు చేసి ఉంటే రైతులందరూ పంటలు పండించుకునే వారిని ఇంతమంది నష్టపోయేవారు కాదని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ మీ సమస్యల కోసం పనిచేస్తున్న నేను కావాలా, ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లు కోసం వచ్చి పదవులు లేనప్పుడు పక్క నియోజకవర్గం వైపు చూసే వ్యక్తులు కావాలని నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ ఈ గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే జ్యోతుల నెహ్రూ హయాంలోని తర్వాతే ఐదు సంవత్సరాల్లో ఏఅభివృద్ధికాదుకదాడ్రైనేజీలోమట్టికూడా తీయలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రేఖ బుల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, బొండా రాజేష్, పో ట్రు కృష్ణ, కురుమళ్ళ నాగేశ్వరరావు, పొట్టి శ్రీను చింతల తాతబ్బాయి , చల్లా రామ్మూర్తి , దంట పెద్దకాపు, పార్టీ ప్రెసిడెంట్ చింతల కన్నారావు , యూనిట్ ఇంచార్జ్ కేసిరెడ్డిశ్రీను,మండలమహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యావతి , తిప్పన సత్యవతి ,దంట కామరాజు ,దంట లోవప్రసాద్ , సైనం శ్రీను,బద్ది సురేష్,కొతారిదుర్గాప్రసాద్,కొతారిదుర్గ,గూడుపు నాగేశ్వరావు, గూడుపు అప్పారావు,నకిరెడ్డిఅప్పారావు, అడపా మైనర్, అడ్డూరి నానాజీ, అడపా అబ్బాయి, అడపా గంగాధర్,అడపాతాతాజీ, గొంతిన శేషువులు, గంటా పకీర్, కేసీబోయిన లోవరాజు, నకిరెడ్డి మంగ, అలుగోలు నాగు, తగరాల వెంకటరమణ,బుదిరెడ్డి వెంకటసుబ్బారావు, బుదిరెడ్డి చక్రరావు, నకిరెడ్డి రాంబాబు, రాయుడు శ్రీను, నక్కన సుబ్బారావు కేసిరెడ్డి వెంకన్న,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసుల ఆంక్షల మధ్య..ఆగేనా..సాగేనా

– కోడిపందాలకు, జూద క్రీడలకు దూరంగా ఉండాలంటున్న పోలీసులు
– వద్దంటున్నారు సరే... అడ్డుకుంటారా...?




**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ పేరుతో కోడి పందాలు, గుండాట, చతుర్ముఖ పారాయణం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ మాటలు ఎక్కడో విన్నట్టుంది కదూ... అదేనండీ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా అంసాంఘిక కార్యకలాపాలను అదుపుచేయడానికి, జూదాలను అరికట్ట డానికి పోలీసులు చేసే వాచ్చరికలన్నమాట... గుర్తొచ్చింది కదూ.. ఒక వైపు పోలీసులు ఆంక్షలు, మరో వైపు జంతు సంరక్షణ చట్టాల మధ్య కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా సాగిపోతున్నాయి అన్న ప్రచారం భారీగా సాగుతుంది. ప్రతి సంవత్సరం అంతకుమించిన ఏర్పాట్లతో పల్లెల్లో భారీ షామియానాల నడుమ, ఫ్లడ్ లైట్ల వెలుతురులో అట్టహాసంగా కోడి పందాలు, గుండాట వంటి జూదక్రీడలు చక్కగా సాగిపోతుంటాయి. ఇప్పటికే పల్లెల్లో ఆ ఏర్పాట్లు ఘనంగా సాగిపోతున్నట్లు సమాచారం. ఈ మూడు రోజులలో లక్షల్లో చేతులు మారుతూ నిర్వాహకులకు... బరులు సిరులు కురిపిస్తాయంటే అతిశయోక్తి కాదు. పోలీసులు పండుగ ముందు ఎన్నో ప్రకటనలు చేసినా, ఆ సమయానికి సమాచారమందినా... చూసీ చూడనట్లు వ్యవహరిస్తారన్న విషయంబహిరంగరహస్యమే.కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయా అంటే అవుననే చెప్పాలి. జిల్లాఎస్పీసతీష్ కుమార్ ఆదేశాలతో పోలీసులు జూదక్రీడలు,అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే పల్లెల్లో అనేక అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు వారి సంస్కృతి,సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన సంక్రాంతి పండుగనుఅంతేసాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని పోలీసులు కోరుతున్నారు. కానీ అనుమతులు లేకపోయినా నిర్వహించే కోడి పందాలు, గుండాట, ఇతర జూద క్రీడలను అదుపుచేయడంలో పోలీసులు సఫలమవుతారా లేక ఎప్పటిలాగానే షరా మామూలుగానే వ్యవహరిస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో పందెం రాయుళ్ళు కోడి పందాలకు సిద్ధమవుతున్నారు. నిర్వాహకులు సిరులు కురిపించే బరులు సిద్ధం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పోలీసులు కూడా తమదైన శైలిలో వీటిని అదుపు చేసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఎవరిది పైచేయి అవుతుందో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనమైన సంక్రాంతి పండుగను అందరూ సాంప్రదాయ క్రీడలతో మాత్రమే జరుపుకుని జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఆశిద్దాం.


# తుమ్మలపల్లి శ్రీ లక్ష్మణేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

– అమలాపురం ఎంపీ చింతా అనురాధ



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** తుమ్మలపల్లి శ్రీ లక్ష్మణేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అమలాపురం ఎంపీ చింతా అనురాధ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకి విజ్ఞప్తి చేశారు. శనివారం అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, తాడేపల్లిగూడెంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి అల్లవరం మండలం, తుమ్మలపల్లిలోని ప్రాచీనశ్రీలక్ష్మణేశ్వరస్వామిఆలయ పునర్నిర్మాణానికి 75 లక్షల రూపాయల నిధులు కేటాయించి అక్కడ ముఖ ద్వారం, ముఖ మండపం, ధ్వజ స్తంభం, ప్రదక్షిణ మార్గం మొదలైనవి ఏర్పాటు చేసి ఆలయానికి పునర్వైభవం తీసుకురావాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ, శ్రీ లక్ష్మణేశ్వరస్వామి ఆలయ విశిష్టతను వివరించి, నిత్య పూజ కైంకర్యాది ధార్మిక కార్యక్రమాలు కొనసాగేట్లుగా తీర్చిదిద్ది, భక్తులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రిని కోరగా, వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**అల్లవరం, మేజర్ న్యూస్ :** కొమరగిరిపట్నం శ్రీ జ్ఞాపక సుబ్బారావు పంతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–2002 పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం చాలా వైభవంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళంపల్లి సత్యనారాయణమూర్తి, పూర్వపు ప్రధాన చార్యులు గుగ్గిళ్ళ సత్యనారాయణ, ఆకుల వీరాంజనేయులు, కోడిమిల్లి సత్య నారాయణాచార్యులు, ఎన్.వి.ఎస్.ఎస్.దుర్గాప్రసాద్, వరప్రసాద్, కృష్ణ ప్రసాద్, సుంకర నాగేశ్వరరావు, చాట్ల సోమేశ్వరరావు, గరిమెళ్ళ స్వామి ప్రసాద్, కె,ప్రేమలత తదితర పూర్వ ఉపాధ్యాయులను సన్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

భూపతిరాజు కృష్ణంరాజు, తాడల నాగబాబు, ఆకుల తలుపులరావు, మద్దుల నాగగుప్త, మణి మాధవి, ఆకుల రాము, సలాది మాధవి, పోచంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన ఎటువంటి అవసరాలనైనా తీర్చడానికి మా పూర్వ విద్యార్థులు అందరము ఎల్లవేళలా ముందుంటామని తెలియజేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులు విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులను గూర్చి, ఆధునిక కాలంలో విద్య వలన విద్య అనేది కేవలం ధనార్జన కాదు మనిషిలో వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలియజేశారు. కొమరగిరిపట్నం పాఠశాలను ఉన్నతీకరించాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.

# ఇంటింటికి స్వచ్ఛమైన జలం....ఆరోగ్యానికి వరం...!

**– ఎమ్మెల్యే కన్నబాబు**
**– కాకినాడ రూరల్‌లో ఐదు కోట్ల 50 లక్షల పైచిలుకు అభివృద్ధి పనులకు శ్రీకారం**
**– గంగనాపల్లి, కొవ్వాడ, రేపూరు, చీడిగ, ఇంద్రపాలెం, కొవ్వూరు తారకరామానగర్‌లో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలం ఆరోగ్యానికి వరం అని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఊరు వాడ మంచినీరు అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి తాగునీరును ఏర్పాట్లు చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. శనివారం స్థానిక గంగనాపల్లి గ్రామంలో వైసీపీ లీడర్ జే.ఎస్.సి. కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు,సర్పంచ్ మహాలక్ష్మిల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్య క్షుడు కొప్పిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో చీడిగ, ఇంద్రపాలెం, సర్పంచ్ నక్క వీరన్న ఆధ్వర్యంలోరేపూరు, సర్పంచ్ పిల్లిచక్కరరావు, ఉప సర్పంచ్ పబ్బినీడిరమేష్ఆధ్వర్యంలో కొవ్వూరు తారకరామానగర్ మరియు మాజీ సర్పంచ్ప్రసన్నకుమార్ రామకృష్ణా ఆధ్వర్యంలో తూరంగి గ్రామాలలో, అలాగే సర్పంచ్ కోటిపల్లి ఉమాసతీష్ ఆధ్వర్యంలో కొవ్వాడ గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులను కుళాయిలను ప్రారంభం శంకుస్థాపన కార్యక్రమాలను ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవ శంకుస్థాపనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, మండల యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు గీసాల వీరబాబు, కార్యదర్శులు గోవిందరాజులు, మట్ట శివప్రసాద్, సత్యనారాయణ,గడ్డంరమేష్ బాబు, జొన్నాడ నరసింహారావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్అనుసూరిప్రభాకర్,దూనబోయినఅరుణ, ఉప సర్పంచ్ తోటకూర శ్రీనివాస్, కోటిపల్లి శ్రీనివాస్,తలాటం ధర్మరాజు, రంగబాబు, వరసాలజాన్ ప్రభాకర్,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో 'సమాజానికి మీరే గౌరవం, కావాలి మాకు మీ అనుభవం'





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్‌ని గౌరవించుకుని వారి వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ 'సమాజానికి మీరే గౌరవం..కావాలి మాకు మీ అనుభవం' కార్యక్రమం రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం 44వ డివిజన్, ద్వారకానగర్‌లోని ప్రాంతంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్లను వారి ఇండ్లకు వెళ్ళి కలుసుకుని వారియొక్కక్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఒకనాడుఇవిజరిగాయిఅన్నదిపుస్తకాలలో చదువుకుంటున్న మనం అవన్నీ వారి జీవితంలో కళ్ళెదురుగా జరిగినవనీ, గత చరిత్రకి సాక్ష్యం అంటూ చెప్పుకోవాలంటే సీనియర్ సిటిజన్స్ మాత్రమే అని అన్నారు. సీనియర్ సిటిజన్స్ అంటే వెలకట్టలేని జాతి సంపదగా భవించాలనీ, వారిని ఆదరాభిమానాలతో చూసుకోవాలన్నారు, అంతే కానీ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలా పింఛను పెంచుతున్నా అని నాలుగేళ్ళు ముడగబెట్టి అరకొరగా ఇవ్వడం కాదని దెప్పిపొడిచారు. జనసేన పార్టీ శ్రేణులు వారిని మీయొక్క విలువైన జీవిత అనుభవాన్ని జతచేస్తూ నేడు ప్రజల సంక్షేమంలోను, పాలనలోను తీసుకొనవలసిన ముఖ్యమైన నిర్ణయాలను మెరుగైనసూచనలతో జనసేన పార్టీని ముందుకు తీసుకువెళ్ళేందుకు తమ పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌కి లేఖ రూపంలో సూచించవలసినదిగా కోరుతూ వారికి పోస్టల్ కవరుని అందచేసి విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో ముమ్మిడి రవిచంద్ర, తుమ్మలపల్లి సీతారాం, పెదిరెడ్డి జగ్గారావు మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

– జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ అని, గ్రామానికి నూతన శోభను తెచ్చే పండుగ, మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పెద్ద పండుగ. భోగి మంటలు.. రంగ వల్లులు.. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు.. పిండి వంటల ఘుమఘుమలు.. బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు.

ప్రతి ఇంటింటి లోనూ, ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మారుమూల పల్లెలోనూ, ప్రతి ఒక్కరూ సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 40వ డివిజన్‌లో జనసేన 'ప్రజాచైతన్య పోరాటం'



**కాకినాడ,మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో కొనగళ్ళ పరశురాం మరియు వాసిరెడ్డి సుబ్బారావుల ఆధ్వర్యంలో 40వ డివిజన్‌లో రామారావుపేట శివాలయం వీధి ప్రాంతంలో ప్రజా చైతన్యపోరాటం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలతో కలిసి నేడు మన రాష్ట్రం ఎదుర్కుంటున్న సమస్యలపై వివరించారు. సంవత్సరానికో జాబ్ కేలండరు అని చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ దాని ఊసు ఎత్తలేదన్నారు. చదివిన చదువులకి సరైన ఉద్యోగాలు లేక, కొత్త పరిశ్రమలు రాక నిరుద్యోగులు నిస్తేజం ఆవహించి క్రుంగిపోయిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకుందని విమర్శించారు. పాలనపైన అవగాహన లేని వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ఫలితం ఇంతకన్నా ఆశించలేమని ప్రజలు బాగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. యువతకి ప్రోత్సాహం ఇవ్వని ఈ జగన్మోహన్ రెడ్డి పాలించే అర్హత కోల్పోయాడన్నారు. చదువుకున్న వారు, మేధావులు ఎన్నికలలో ఓటు వేయడానికి నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి వ్యక్తులు మళ్ళీ అధికారాన్ని పొందుతారని మరొక్కసారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రాజేంద్ర ప్రసాద్, మేదూరి బాలకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, సిటీ ఉపాధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, 41వ డివిజన్ నాయకులు వాసిరెడ్డి సత్యకుమార్, ఎం.టి. బ్రమ్మాజీ, బండి సుజాత, బోడపాటి మరియ, సబ్బే దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ స్టార్స్ షటిల్ టోర్నీ విన్నర్స్‌గా రామకృష్ణ, నవీన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆఫీసర్స్ క్లబ్ మార్నింగ్ స్టార్స్ షటిల్ టోర్నీ విన్నర్స్‌గా యు.రామకృష్ణ, నవీన్ నిలిచారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం కాకినాడ ఆఫీసర్స్ క్లబ్‌లో షటిల్ టోర్నీ నిర్వహించారు. లీగ్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నీలో సుమారు 16 జట్లు పాల్గొన్నాయి. హెూరాహెూరీగా జరిగిన ఈ టోర్నీలో రన్నర్స్‌గా తాతాజీ, పీటర్ నిలిచారు. అనంతరం కాకినాడ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కెబిఎ స్టేడియం నిర్వాహకులు కృష్ణంరాజు చేతులమీదుగా విజేతలకు షీల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి వీరభద్రారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులందరూ ప్రేమాభిమానాలతో క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ టోర్నీలో ఎ.ఎస్.ఐ. చౌదరి, గ్రంధి రాజా తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మలు తొలగించి రోడ్డుపై వదిలేసిన విద్యుత్ శాఖ అధికారులు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం మొగళ్లమూరు నుండి తుమ్మలపల్లి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గతంలో మొక్కలు నాటారు. అవి పెరిగి కరెంట్ వైర్లకు తగులుతున్నాయని, దానివల్ల కరెంట్‌కి అంతరాయం కలుగుతుందని శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు చెట్టుకొమ్మలను నరికి ఆర్ అండ్ బి రోడ్డుపై పడవేశారు. దీనివల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం నెలకొంటోంది. ఆ కొమ్మలను తొలగించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలకు కోరుతున్నారు.

## అధికార పార్టీ ప్రజా ప్రతినిధులారా అంగన్‌వాడి సమస్య మీకు పట్టదా..?



**కూనవరం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మె మండల కేంద్రంలో నేటికీ 33 రోజులుగా ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తూ శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ఈ ప్రాంతంలో మా ఓట్లతో గెలిచిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కనీసం తమ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయడం లేదని లలిత విమర్శించారు.కనీసం సంఘీభావం పలకరింపు, భరోసా ఇవ్వటానికి సైతం ముఖం చాటు వెయ్యడం సరి కాదని అన్నారు.సమస్యలు విని ప్రభుత్వానికి చేరవేయటానికి ప్రజాప్రతినిధులే వారదులని, ఆ పని చేయకుండా తప్పించుకొని తిరగటం సిగ్గుచేటని మండల కమిటీ సభ్యులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, అన్నపూర్ణ, ప్రసన్న కుమారి, శ్రీదేవి, కుమారి, గౌరీ, సిఐటియు మండల అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్లంకలో ఘనంగా సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** మారేడుమిల్లి మండలం బొడ్లంక యువత, టీఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో 22 క్రికెట్ టీమ్‌లు తలపడగా విన్నర్‌గా బొడ్లంక ఎ టీం గెలుపొందారు. రెండో బహుమతి రన్నర్‌గా పందిరిమామిడికోట యువత, మూడో బహుమతి పుల్లంగి యువత గెలుపొందారు. విజేతలకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ పల్లాల లక్ష్మి భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ లక్ష్మి భూపతి రెడ్డి మాట్లాడుతూ యువత మంచి చెడు ఆలోచన చేసి ఉన్నతి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ పి.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉన్నత విద్య అభ్యసించి, ప్రభుత్వ అధికారులుగా ఎదగాలన్నారు. క్రీడా స్ఫూర్తితో



ఆటల్లో రాణించాలని, క్రీడా కోటాలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. గంజాయి స్మగ్లింగ్, నాటుసారా ఇతర దురలవాట్లకు బానిసై చదువుకున్న యువత పోలీసు కేసుల్లో ఇరుక్కుని జైళ్లలో గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని కోరారు.ఉప సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ ప్రతీ సంక్రాంతికి పండుగ వాతావరణంలో ఆనందంగా గడపాలని, కోడి పందాలు, జూదలు, పేకాట, ఇతర వ్యసనాలకు యువత బానిస అవ్వకుండా ఉండాలని బొడ్లంక యువత క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి తమవంతుగా టోర్నమెంట్ కు హాజరయ్యేవారికి సదుపాయాలతో పాటు బహుమతులు అందిస్తామని చెప్పారు.సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత అన్ని విధాలా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు సాగాలని, ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిఆర్ పిఎఫ్ పోలీస్ రమణ మాట్లాడుతూ యువత మారుమూల ప్రాంతంలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా యువత గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేటుకూరు ఉప సర్పంచ్ కుమార్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

### సాంప్రదాయ క్రీడల పేరుతో
## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**– సిఐ అల్లు స్వామి నాయుడు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు మేరకు భోగి,సంక్రాంతి, కనుమ రోజుల్లో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారి పైనైనా కఠిన చర్యలు తప్పవని రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాల నిర్వాహకులక ు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిఐ స్వామి నాయుడు స్థానికవిలేఖలతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, ఏ ఎస్ పిఆదేశాల మేరకు కోడి పందాలు, పేకాట,గుండాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలు నాశనం చేస్తుందని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించ బో మన్నారు. కోడి పందాలు, కోడి కత్తులు కట్టే వారిపై పేకాట నిర్వాహకులపై ఇప్పటికే సర్కిల్ పరిధిలో రెండు స్టేషన్లోనూ బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కోడిపందాలు, జూదాల వలన కొంతమంది సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఆశపడి పందాలు కాశి ధనంనష్టపోతున్నారని పండగపూట వారి జీవన విధానం అస్తవ్యస్తం అయ్యేఅవకాశం ఉందన్నారు. అలానే పేకాట కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిగా పెట్టామన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగను ఇంటి వద్ద జరుపుకొని ఆనందమయ జీవితం గడపాలని సిఐ స్వామి నాయుడు సూచించారు. ఎస్సైలు రఘునాథరావు, వెంకయ్యలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ శివారు వై జంక్షన్ బైపాస్ రోడ్ పై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో3సంవత్సరాల వయసుగల బాలుడు మృతి చెందాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే రామచంద్రాపురం మండలం ఎల్ల గ్రామానికి చెందిన చొల్లంగి వెంకటరమణ తన భార్య గౌతమీ పిల్లలతో అన్నవరం దైవ దర్శనానికి వెళ్లిన అనంతరం తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళుతుండగా గొల్లప్రోలు పట్టణ శివారు హెచ్పి పెట్రోల్ బంకు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న మోటార్ బైక్ ను వెనకవైపుగా పిఠాపురం కాకినాడ వైపుగా వెళ్తున్న బ్రిడ్జ్ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు కిందపడి పోవటంతో 3.సంవత్సరాల కుమారుడు శ్రీ చైతన్యతలకు బలమైన గాయం కావడంతో వెంకటరమణ తన భార్య గౌతమి పెద్ద కుమారుడు దుర్గాప్రసాద్ తీవ్ర గాయాలతో బయటపడ్డారు. భయపడిన వాడిని మెరుగైన చికిత్స నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై ఏ బాలాజీ తెలియపరిచారు.

## కోడి పందాల నిర్వహిస్తే కఠిన చర్యలు

**– జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహణపై హై కోర్టు నుంచి స్పష్టమైన నిషేధ ఆదేశాలు ఉన్నందున పందాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. శనివారం సామర్లకోట పోలీస్ స్టేషన్ లో స్టేషన్ అధికారి సిఐ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్పీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బను కత్తిరించి సీఐ ఛాంబర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాధన సభ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపధ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, గుండాటలకు నిషేదం ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే గత రెండు రోజులుగా ఎక్కడైతే కోడి పందాలు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే అక్కడకు తమ సబ్బం వెళ్లి ఏర్పాట్లను ధ్వంసం చేయడం, ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డుకు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నిబంధనలు మీరు పందాలు నిర్వహిస్తే చట్టపరంగా తమ పని తాము చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. కాగా స్థానిక స్టేషన్ విషయానికొస్తే సిఐ, ఎస్ఐ క్యాబిన్ల మధ్య పార్టేషన్ లేని కారణంగా ఇబ్బంది ఉందన్నారు. మొదట స్టేషన్ కు వచ్చిన పిర్యాదులు పరిష్కారం ఎస్ఐ పరిధిలో జరగాల్సి ఉందన్నారు. ఆయన పరిధిలో పరిష్కారం కానీ సమస్యలు సీఐ వద్దకు తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే ఈ ప్రక్రియకు సంభందించి సిఐ క్యాబిన్ వేరుగా లేనందున దానిని వేరు పరుస్తూ ఏర్పాట్లు చెయ్యగా దానిని ప్రారంభించేందుకు విచ్చేసినట్టు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా స్టేషన్లో కేసులు వాటి పిర్యాదులు, లా అండ్ ఆర్డర్ తదితర విషయాలపై సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డి ఎస్పీ లతా కుమారి, స్థానిక సిఐ సురేష్, ఎస్ఐ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### పందెం కోళ్లు రెడీ..
# ఖాఖీలు సిద్ధమా?


**కరప, మేజర్ న్యూస్ :** సంక్రాంతి వచ్చిందంటే పల్లెల్లో సందడే సందడి గ్రామాల్లో యవత క్రికెట్‌తోపాటు ఇతర సాంప్రదాయ క్రీడలు వైపు మొగ్గు చూపితే మహిళలు రంగవల్లులు పోటీలపై ఆసక్తి కనబరచడం చూస్తూంటాం, కాకపోతే వీటితోపాటు చాలా గ్రామాల్లో సంక్రాంతి పురస్కరించుకుని కోడిపందాలు, జూదాలు నిర్వహించడం ఎప్పట నుండో జరుగుతోంది. వాస్తవానికి కోడిపందాలు, జూదాలు నిర్వహించడం చట్టరిత్యా నేరం అయినప్పటికీ సాంప్రదాయం పేరుతో పండుగ మూడు రోజులు రాజకీయ అండతో పోలీస్ హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ పోటీలు జరపడం ప్రతియేటా జరుగుతున్న తంతే.. ప్రతియేటా సంక్రాంతికి నాలుగురోజులు ముందునుంచి పోలీసులు కోడిపందాలు నిర్వహించే గ్రామాల్లో దాడులు చేయడం, అవగాహన కార్యక్రమాలు, జూదాల వల్ల కలిగే నష్టాలపై మైక్‌ల ద్వారా ప్రచార కార్యక్రమాల నిర్వహణతో హడావిడి చేసే పోలీసులు...పందాలు జరిగే పండగ మూడురోజులు పత్తాలేకుండా పోతున్నారు.

ప్రతి సంవత్సరంలాగే ఈ యేడాది కూడా కరప మండలంలో గురజనాపల్లి,పెనుగుదురు,గొర్రిపూడి,కొంగోడు,విజయ రాయుడు పాలెం, యండమూరు, పెదకొత్తూరు తదితర గ్రామాల్లో పెద్దపెత్తున కోడిపందాలు,జాదాలు నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లో నాయకులు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. గత రెండు రోజులుగా ఆయా గ్రామాల్లో స్థానిక పోలీసులు, అధికారులు తీవ్రస్థాయిలో హెచ్చరికలు




చేయడంతోపాటు గురజనాపల్లి గ్రామంలో బరులు ధ్వంసం చేసారు. ఇదంతా బాగానే ఉన్నా ఒకవేళ పందాలు నిర్వహిస్తే పోలీసులు ఏంచేస్తారనే దానిపై గ్రామాల్లో తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు ఎట్టిపరిస్థితుల్లోనూ పందాలు నిర్వహించి తీరాలని కొందరు స్థానిక నాయకులు పట్టుదలతో ఉన్నట్టు వినికిడి. ఉన్నతాధికారులు ఆదేశాలతో స్థానికపోలీసులుకోడిపందాలను అడ్డుకుంటారోలేక ఎప్పటిలాగే లోపాయికారిగాసహకరిస్తారో వేచిచూడాలి.

## తటస్తులు, మేధావులతో 'పిల్లి' దంపతుల సమావేశాలు



కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని కాకినాడ రూరల్ మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి అన్నారు. 'తటస్థులతో మీ అనంతలక్ష్మి' అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక గోదావరిగుంటలో పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టనున్న అనేక కార్యక్రమాల తాలూకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇవ్వనున్న పథకాల తాలూకు బ్రోచర్ను ఓటర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట సోమన్న చౌదరి స్వగృహంలో పిల్లి సత్తిబాబు మాట్లాడుతూ మేధావులు, తటస్తులు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలన వ్యక్తంగా మరియు వృద్ధి నిరోధకంగా కొనసాగుతోందని విమర్శించారు. విజన్ కలిగిన నాయకున్ని ఎన్నుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధితోపాటు దేశంలోనూ అగ్రిగామిగా ఆంధ్ర నిలుస్తుందని, అందుకు సమర్ధుడైన నాయకుడు చంద్రబాబేనని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువత భవిష్యత్తు మారాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, శాంతి భద్రతలు మెరుగుపడాలన్నా మేధావులు, విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, తటస్తులు అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన–తెలుగుదేశం ప్రభుత్వం రావడంద్వారారాష్ట్రంపూర్వ వైభవం సంతరించుకుంటుందని, ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగువారి గౌరవాన్ని నిలబట్టగలిగే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన చెప్పారు.ార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పిల్లి సత్తిబాబు దంపతులకు మూడవ డివిజన్‌లో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ ఆలయంలో పిల్లి అనంతలక్ష్మి పూజలు నిర్వహించారు.

# చర్చలు విఫలం

**– కొనసాగుతున్న అంగన్వాడి సమ్మె**
**– సజ్జల ప్రకటనపై సర్వత్రా ఆగ్రహం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలతో శుక్రవారం రాత్రి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరు బండి చంద్రావతి ప్రకటించారు.వివరాల్లోకి వెళితే చర్చల సందర్భంగా ప్రభుత్వం వేతనాలు పెంచలేమని పాత పాటనే పాడిందని. అలాంటప్పుడు చర్చలకు ఎందుకు పిలిచారని యూనియన్ నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేశారు. జులైలో వేతనాలు పెంచుతామని, అయితే ఎంత పెంచుతామో చెప్పలేమని, ఉత్తర్వులు కూడా ఇప్పుడు ఇవ్వలేమని మినిస్టర్స్ చెప్పడంతో సమ్మె యధావిధిగా కొనసాగుతుందని యూనియన్ నాయకత్వం ప్రకటించింది. సమ్మె చేస్తే వేతనాలు పెంచాలా అని అవహేళనగా మాట్లాడడాన్ని అంగన్వాడిలు ఆగ్రహం వ్యక్తంచేశారు. కరెంటు చార్జీలు 5 ఏళ్లలో 9 సార్లు పెంచారని, పెట్రోల్ ధరలు 15 సార్లు పెంచారని, ఇంటి పన్నులు ప్రతి సంవత్సరం పెంచుతుంటే అద్దెలు కూడా పెరుగుతున్నాయని, చెత్త పన్ను, నిత్యవసర ధరలు ప్రతిరోజూ పెంచుతున్న ప్రభుత్వానికి, అంగన్వాడీలకు మాత్రం ఐదేళ్లకు ఒకసారి మాత్రమే వేతనాలు పెంచుతామనే సజ్జల ఎలా నిర్ణయిస్తారని ఎదురు ప్రశ్నించారు. వేతనాలు పెంచేంతవరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు. సంక్రాంతి ముగ్గులతో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రామా, వీరవేణి, మున్నీ, చామంతి, విజయ, శ్రీదేవి, అర్బన్, రూరల్ అంగన్వాడీలు సమ్మె సిబిరంలో కూర్చున్నారు.

## అందర్ని అలరించే రీతిలో సంక్రాంతి సంబరాలు

**– మెట్రో కేమ్ అధినేత నందేపు బాలాజీ**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కోనసీమవాసులను అలరింప జేసే రీతిలో సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసినట్లు మెట్రో కేమ్ అధినేత నందేపు బాలాజీ తెలిపారు. అయిదు సంవత్సరాలుగా అంబేద్కర్ కోనసీమలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నమన్నారు. ఎప్పటిలాగే ముగ్గుల పోటీలు, బోగి పళ్ళు కార్యక్రమం, ప్రభలు, అద్భుతమయిన లైటింగ్, బాణా సంచా, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టానున్నామ్మన్నారు. వందలాది మంది మహిళలు ఈ ఉత్సవాలు తిలకించెందుకు వస్తున్నారన్నారు. కుటుంబ సమేతంగా మూడు రోజులపాటు వచ్చి ఈ సంప్రదాయ ఉత్సవాలు తిలకించాలని బాలాజీ కోరారు. ఈ ప్రాంతవాసిగా బాలాజీ చేస్తున్న సేవలు కోనసీమ వాసిగా గర్వ కారణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. ఎంతో మంది యువతకు ఉపాధి కల్పిస్తున్న వ్యక్తి మెట్రో కేమ్ అధినేత బాలాజీ అని మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ అన్నారు. తదుపరి తరాలు కూడా ఈ ఉత్సవాలు నిర్వహిస్తాయన్నారు. అందుకు కుటుంబ సభ్యులు సంతోషంగా అంగీకరించారన్నారు. సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ సంక్రాంతి సంబరాలకు తరలి వస్తున్నారని, మరింత ఉత్సాహంతో ఇంకా అందంగా తీర్చిదిద్దుతున్నామ్మన్నారు. అల్లాడ స్వామినాయుడు, అల్లాడ శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని
# జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

**– యజమానులు చెల్లించవలసిన పిఎఫ్,**
**ఈఎస్ఐ కార్మికుల జీతాల నుండి కత్తిరింపులు ఆపాలని డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ (సిఐటియు) శనివారం ఉదయం ఆసుపత్రి మాతా శిశు విభాగం వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత చాలా కాలంగా జిజిహెచ్‌లో శానిటేషన్ వర్కర్స్‌గా కాంట్రాక్టు పద్ధతిలో సేవలు అందిస్తున్నామన్నారు. అయితే ఎన్నడూ లేని విధంగా పిఎఫ్, ఈఎస్ఐ యజమానులు చెల్లించవలసిన వాటా కూడా కార్మికుల జీతాల నుండే మినహాయిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సహా అధికారులు అందరికీ వినతి పత్రాలు సమర్పించినా న్యాయం జరగలేదన్నారు. తాము ఆందోళన చేస్తే రోగులకు చాలా ఇబ్బంది కలుగుతుందని, సమస్యలు పరిష్కరిస్తారని వేచి చూసామన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరిగాయని అందువల్ల కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ కృష్ణా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ 2021 జూన్ నుండి జిజిహెచ్‌లో శానిటేషన్ కాంట్రాక్టు నిర్వహిస్తుందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ యజమానులు చెల్లించవలసిన వాటా కత్తిరింపులు చేసారని,




ఆ సొమ్మంతా కార్మికుల ఖాతాలకు జమచేయాలన్నారు. వేతనాలు పెంచాలని, బోనస్ తదితర కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఒకసారి కాంట్రాక్టు ప్రతినిధులతో చర్చలు ప్రారంభమై మధ్యలో నిలిచిపోయాయన్నారు. సంక్రాంతి తరువాత దశలవారీగా ఆందోళన చేయడానికి కార్మికులు సిద్ధమవుతున్నారని, జరగబోయే పరిణామాలకు అధికారులు, కాంట్రాక్టు సంస్థ వారే బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, పుష్ప, రమణమ్మ, దుర్గా ప్రసాద్, శ్రీకాంత్, ఏసు, రవి, వి.వి.ఎన్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 33వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారానికి 33వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు దాడి బేబి సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లతో చర్చల పేరుతో ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. చర్చలకు పిలిచి వేతనాలు పెంచడం కుదరదని చెప్పడం దారుణమని తెలిపారు. రేపటి నుండి జగనన్నకు చెబుదాం పేరుతో ప్రతీ ఇంటి నుండి సంతకాల సేకరణ చేపడతామని తెలిపారు. అంగన్‌వాడీలు ఈ సందర్భంగా శిబిరం వద్ద ముగ్గులు వేసి వినూత్నంగా విరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుల డి.క్రాంతికుమార్, ఎన్.సూరిబాబులు, రెడ్డి సీతారత్నం, పేపకాయల వీరవిజయ లక్ష్మీ, టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి, వరలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## సారాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు -ఎస్సై వెంకయ్య**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి గ్రామానికి చెందిన గరక లోవరాజు సారాయి విక్రయిస్తుండగా పట్టుకొని అతని వద్దనుండి 10 లీటర్ల సారాయి సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం అడ్డతీగల జె ఎఫ్ సీఎం కోర్టుకు తరలించినట్లు స్థానిక ఎస్సై సంగేపు వెంకయ్య తెలిపారు. స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై వెంకయ్య శుక్రవారం సాయంత్రంసిబ్బందితో వెళ్లిరాజవొమ్మంగి పంచాయతీ శ్రీరామ నగర్ కు చెందిన లోవరాజును గ్రామ శివారు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితున్ని శనివారం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. స్టేషన్ పరిధిలో సారాయి బట్టీలు నిర్వహించిన, క్రయ విక్రయాలు జరిపిన ఎంతటి వారిపై నైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వెంకయ్య హెచ్చరించారు. అలానే కోర్టు ఉత్తర్వులు, జిల్లా ఎస్పీ, ఏ ఎస్ పి, స్థానిక సీఐఆదేశాల మేరకుభోగి సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని స్టేషన్ పరిధిలో కోడిపందాలు, జూదాలు, పేకాట, గుండాట వంటివి నిర్వహించినా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్సై వెంకయ్య హెచ్చరించారు.

# భోగ భాగ్యములనిచ్చు భోగి...

**( భోగిమంట భాగ్యమై.. వెచ్చనైన రాగంతో.. మకరరాశి తొంగిచూసి ఆయుష్షు పోయు వేళ, పల్లె వీధులలో వేయు రంగవల్లులు భూమికి అద్దిన అందంలా కనువిందు చేయు సమయాన, పాడి పంటల సిరులు ఇంట చేరిన వేళ రైతు తానుపడిన కష్టాన్ని మరచి భోగిమంటల్లో వెచ్చదనాన్ని ఆస్వాదించు ఈనాడే... భోగిమంటలు, సంక్రాంతులు, కనుమ పూజలతో ఆనందాన్ని తెచ్చే తెలుగువారి ఇంట మూడు రోజుల పండుగ చిరునవ్వులతో వచ్చేసింది. )**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** భోగి పండుగ చేద్దాము, రేగిపళ్ళను పోద్దాము. రేగిపళ్ళే భోగి పళ్ళై భోగ భాగ్యములను ఇచ్చే పళ్ళు. బధరీవృక్షము చెంత వెలసిన నారాయణుడే... బధరీనాధుడై భక్తులు కోరిన కోర్కెలు తీర్చగా...బధరీ ఫలములు బోసి నవ్వుల పసిపిల్లల తలపై పోసి, బదరీనాధుని దీవెనలతో భోగ భాగ్యములనొందెదరు అన్నది ప్రతీతి. భోగి అనగా భోగము అని, భోగము అనే పదానికి అనుభవించునది అని అర్ధము. వేటిని అనుభవించడం వలన ఆనందం పొందుతామో దానిని భోగమని, నిజమైన ఆనందాన్ని అనుభవించడమే అసలైన భోగం అని అంటారు. అలాంటి భోగములు అనుభవించవలసిన ఈ రోజునే భోగి అంటారు. యోగం వలనే



భోగం లభిస్తుంది. అందుకే యోగులు భోగులు కాగలరన్నది నానుడి. దివ్య భోగం రోజునే తల్లి గోదాదేవి అండాళ్ళమ్మ రంగనాధుని అనుగ్రహం ద్వారా పరమాత్మ ప్రాప్తి పొందారని, ఆ ఆనందకైవల్యమనే భోగాన్ని అమ్మ పొందిన కారణంగా... అంతటి మోక్షం లభించిదని భక్తి సాంప్రదాయంగా చెబుతారు. ఈభోగి రోజు చిన్నపిల్లలపై రేగుపళ్ళు పోసి ఆశీర్వదిస్తారు. వీటిని భోగిపళ్ళని అంటారు. భోగిపళ్ళ ఆశీర్వాదాన్ని సాక్షాత్తు శ్రీమన్నారాయుణుడి ఆశీస్సులుగా బావిస్తారు.

సూర్యుడు దక్షిణాన్ని విడిచి భానుడై ఉత్తరాన్ని నిలిచి మకరరాశిలో అడుగుపెడుతూ తన దిశను మార్చుకున్న రోజు, విపరీతంగా పెరుగుతున్న చలిని తట్టుకోవడానికి భగ భగ మండే మంటలు వేసుకునే సంధర్భంలో భోగి అనే పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంది. తెల్లవారుజామునుండే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి మూడు రోజుల పండుగకు స్వాగతం పలుకుతూ పిల్లలు, పెద్దలు చిరునవ్వులతో స్వాగతం పలుకుతూ ఆనందిస్తారు.

ఆ వెచ్చదనంలో మంచుతో కప్పినచెట్లు, రంగవల్లులతో అలంకరించిన మెట్లు, కన్నతల్లి పిలిచే పిలుపుతో గుండె ఎగిరిపడినట్లుగా అత్తవారింట ఉన్న ఆడపిల్లలు తన
భర్త పిల్లలతో కలిసి పుట్టినింట రెక్కలు కట్టుకుని వాలగా, పుట్టిన ఊరు, కన్నతల్లిదండ్రులను, తోబుట్టువులను చూసి కళ్ళు రెండు కృష్ణా, గోదావరి నదులైన వేళ, ఈ ఆనంద సమయాన పిల్లా పాపలతో, బంధు మిత్రులతో, పిండి వంటలతో, ప్రతి ఇంట సిరులతో శోభిల్లి... ఈ భోగి పర్వదినం భోగ భాగ్యములను ఇవ్వాలని, సంక్రాంతి సంబరం సంవత్సరమంతా ప్రతి కుటుంబంలో సిరులను, నవ్వులను నింపాలని కోరుకుంటుంది మా "సూర్య" డైలీ ( తెలుగు జాతీయ దినపత్రిక) ఫ్యామిలీ..

## జూదాలకు దూరంగా ఉండేందుకే సాంప్రదాయ ముగ్గులు పోటీలు

**- అజ్జరం సర్పంచ్ సుధాభూషణం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** మన పూర్వీకులు ఎంతో ముందు చూపుతో ఆలోచించి సాంప్రదాయ క్రీడలు రంగవల్లులతో సంక్రాంతి పండుగ జరుపుకునేలా మనకు దశ దిశ నిర్దేశం చేసారని వాటిని కొనసాగించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం అన్నారు జనవరి 12వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అజ్జరం గ్రామంలో పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ సుధా భూషణం ఆధ్వర్యంలో ముగ్గుల పోటి మరియు పాటల పోటీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులు పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ మిక్సీ సెకండ్ ప్రైజ్ కుక్కర్ థర్డ్ ప్రైజ్ నాన్ స్టిక్ పాన్. పిల్లలకు ఫస్ట్ ప్రైజ్ స్కూల్ బ్యాగ్ సెకండ్ ప్రైజ్ లంచ్ బాక్స్ మూడవ బహుమతి జామెంట్రీ బాక్స్ లను విజేతలకు సర్పంచ్ సుధాభూషణం అందజేశారు ఈ సంక్రాంతి అందరికి ఆనందాన్ని మిగల్చాలని పండుగను సాంప్రదాయక్రీడలురంగవల్లులుముగ్గుల పోటీలతో గడుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## చిన్ననాటి నుండే సేవాభావం అలవడాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చిన్నారుల్లో ఇప్పటి నుండే సేవా అలవాట్లు నెలకొల్పాలని హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. ఎన్టీఆర్ బీచ్ సాగర తీరాన రెయిన్‌బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులతో కలిసి బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, అలయన్స్ క్లబ్ సేవా శక్తి సభ్యులు, గివ్ ఏ లిటిల్ హోప్ సంస్థ సభ్యులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని సాగర తీరాన్ని శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు సంక్రాంతి పండుగకు సాగర తీరాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండడంతో ముందస్తు చర్యగా, సాగర తీరాన్ని శుభ్రం చేసే దిశగా వెళ్ళడం జరిగిందని అన్నారు. సాగర తీరానికి వెళ్ళే ప్రతి ఒక్కరూ బాధ్యతా రహితంగా వ్యవహరించి ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, గాజు సీసాలు పడివేయకుండా, డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో చిల్డ్రన్ హోమ్ పి.ఆర్.ఓ.కుమార్, నాగేంద్ర కుమార్, సుభద్ర, గణేష్, నవ్య, అయేషా, కుమార్ రాజా, చిన్నారులు పాల్గొనడం జరిగింది.

## అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సిఐ ఎస్సై**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎవ్వరు కూడా ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనపర్తి సిఐ శివ గణేష్, ఎస్ఐ కే.రామారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి జగదీష్ మరియు ఈస్ట్ జోన్ డి.ఎస్.పి ఎం కిషోర్ కుమార్ వార్ల సూచనల మేరకు అనపర్తి మండలంలో సంక్రాంతి పండుగలో ఎటువంటి కోడిపందాలు గుండాటలు, పేకాటలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఆటో ద్వారా ప్రజలకు పై అసాంఘిక కార్యక్రమాల ద్వారా ఏర్పడే దుష్పరిణామాల గురించి తెలియజేస్తూ, గతంలో ఈ విధమైన కేసులలో పాల్గొన్న వ్యక్తులను బైండోవర్ చేస్తూ, గ్రామ శివారులో గల పొలాల యజమానులకు ఇటువంటి కార్యక్రమాలు జరుపుటకు అనుమతి ఇవ్వవద్దని నోటీసులు జారీ చేయుట జరిగినదని అన్నారు. సంస్కృతి సాంప్రదాయం పాటిస్తూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

## దేశానికే ఆదర్శంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**- అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవం**
**- కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా మానవతా వాదులంతా హాజరై విజయవంతం చేయాలి**
**- అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే అద్భుతమైన కార్యక్రమం**
**- రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవాడ స్వరాజ్యమైదానంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19వ తేదీన ఆవిష్కరించనున్నారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ 200 ఎకరాల విస్తీర్ణం లో సుమారు రూ.400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన 125 అడుగుల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు
చేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. మూడు వేల మంది కూర్చునే మల్టీపర్పస్ కన్వెన్షన్ హాల్ 2000 మంది కూర్చునే ఓపెన్ థియేటర్, పదివేల పుస్తకాలతో కూడిన లైబ్రరీ, అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ఒక అద్భుతమైన గొప్ప కళాఖండాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వలన విజయవాడ నగరం ప్రజాదరణ పొందిన గొప్ప పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం సందీప్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంఘ అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి, రాష్ట్ర జై భీమ్ సేన అధ్యక్షులు కె. భానుచందర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దళిత మహిళా అధ్యక్షురాలు పి బేబీ ప్రశాంతి, దళిత నాయకులు వి యేసు, సుందరపల్లి అనిల్ , నక్క విజయ్ కుమార్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## 33వ రోజు సమ్మెలో భాగంగా ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు



పెరవలి, మేజర్ న్యూస్ : అంగన్వాడీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఏప్రిల్, మేలో జీతాలు పెంచుతామని ప్రభుత్వం చెప్పింది. అయితే అదే విషయాన్ని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని అంగన్వాడీలు పట్టుబట్టారు. అలా చేస్తేనే సమ్మె విరమిస్తామని తేల్చి చెప్పారు. కానీ అందుకు ప్రభుత్వం ససేమిరా అనడంతో అంగన్వాడీల సమ్మె తీవ్రతరం చేశారు. సమ్మె మొదలై నేటికీ 32 రోజులు గడవడం సంక్రాంతి పండుగ రావడం అందరూ సంక్రాంతి చేసుకుంటుంటే తాము పండుగకు దూరంగా సమ్మె శిబిరాల్లో ఉండటం పట్ల అంగన్వాడీలు తీవ్ర ఆగ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. 33వ రోజు సమ్మెలో భాగంగాపెరవలి మండల అంగన్వాడీలు జనవరి 13వ తేదీ శనివారం పెరవలి తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పెరవలి సెక్టార్ నాయకులు కృష్ణవేణి వీరవేణి రామలక్ష్మి దుర్గ విశాలి దుర్గాలక్ష్మీ విజయ కన్యాకుమారి నాగలక్ష్మి శాంతకుమారి సత్తార్ బి పుణ్యవతి జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇఓ మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి పులి నారాయణమూర్తి, దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీష్‌లు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,19,360/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.47,122/-లు, కేశఖండన ద్వారా రూ.4,240/- వెరశి రూ.1,70,722/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేను



**పెరవలి, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ తరపున నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా గుమ్మాపు చిత్రసేను పోటీ చేయనున్నారు. జనవరి 13వ తేదీ శనివారం పెరవలి బీఎస్పీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం లో యువకుడు, విద్యావంతుడు అయిన గుమ్మాపు చిత్రసేను ని బీఎస్పీ తరపున పోటీలో పెట్టాలని నిర్ణయించుకొన్నట్టు తెలిపారు. ప్రస్తుతం బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా ఉన్న చిత్రసేను ఎన్నో ఏళ్లుగా బీఎస్పీ కి అనేక సేవలు అందిస్తున్నారని, ప్రజల సమస్య లపై పోరాటం చేస్తున్నారని బీఎస్పీ నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అభ్యర్థి చిత్రసేను మాట్లాడుతూ తనని నమ్మి తనకి ఇటువంటి సువర్ణ అవకాశం కల్పించిన. బి ఎస్.పి జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి మరియు నిడదవోలు నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు.నిడదవోలు నియోజకవర్గం లో బీఎస్పీ ని గెలిపించడం కోసం అహర్నిశలు శ్రమిస్తానని, నియోజకవర్గ ప్రజల సమస్య లపై గలమెత్తడంలో రెట్టింపు ఉత్సాహం తో ముందు సాగుతాను అని తెలియజేసారు. ఈ సమావేశం లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్ కుమార్, ఏలూరి అశోక్ కుమార్, నల్లి రమేష్, సత్యనారాయణ, బయ్యే మునేంద్ర, బద్దా జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులోని లైన్స్ కంటి ఆసుపత్రి వద్ద లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్టిక్ చైర్మన్ కొత్త కొండబాబు హాజరై మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూమెల్విన్ జోన్స్ ఒక ఎల్ఐసి ఏజెంట్‌గా తన ప్రస్థానాన్ని అనంతరం పేదలకు, అభాగ్యులకు, అనాధలకు సేవ అందించాలని తలంపుతో అమెరికాలోని చికాగో రాష్ట్రంలో గల ఇల్లీ నాయిస్‌లో 1917 సంవత్సరంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ , మెల్విన్ జోన్స్ స్థాపించారు.

ఒక చిన్న సంస్థగా స్థాపించబడిన లయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో 200 దేశాల పైగా 46 వేల కంటే ఎక్కువ క్లబ్బులతో 1.4 మిలియన్ సభ్యులు సభ్యులు గల ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అని ఈ క్లబ్ ద్వారా అనేక స్వచ్ఛంద సేవలు చేస్తున్నామని అటువంటి సంస్థను స్థాపించినమెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని కొండబాబు అన్నారు. ఈ



కార్యక్రమంలో లయన్ కంటి హాస్పటల్ డాక్టర్ వేములపల్లి దయాన, పామర్తి సతీష్ (అడ్మినిస్ట్రేటివ్) పామర్తి విజయ కుమారి, తెప్పల భారతి, మర్ర సత్యవేణి, ఆసుపత్రి సిబ్బంది లోవ కుమారి లలిత తదితరులు పాల్గొన్నారు.